- **ఎరువులు :** ఒక చెట్టుకు సంవత్సరానికి 10 నుండి 15 కిలోల పశువుల పేడ 150:100:100గ్రా. N:P:K 5 సంవత్సరముల వరకు వేసుకోవాలి. రెండువిడతలుగా వేసుకోవాలి. మొదటి విడత జూన్, జులైలలో రెండవ విడత అక్టోబర్, నవంబర్ లలో వేసుకోవాలి.
- **అంతర కృషి :** చెట్లు నాటిన వెంటనే నీరు పోయాలి, తరువాత రోజు విడిని రోజు 15 రోజులవరకు నీరు పోయాలి. చెట్టు నాటుకొన్న తరువతా 10-15 రోజులకొకసారి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీరు ఇవ్వాలి. ఎరువులు వేసే ముందు చెట్టు చుట్టూ కలుపు తీయ్యాలి. తరుచుగా చెట్టు చుట్టూ మట్టిని త్రవ్వుతూ వుండాలి.
- **దిగుబడి :** 15-20 సంవత్సరముల తరువాత ఒక చెట్టు నుండి 25 కిలోల చేవదీరిన కలప లభించును.
- **గమనిక :** నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ సరళి ఆర్థికాంశాలను ప్రభావితం చేస్తాయి
- **ఉపయోగములు :** చేవదేరిన దుంగను మధుమేహ నివారణకు వాడవచ్చును. చందనపు తైలాన్ని గులాబీ నీటితో కాని కర్పూరంలో కాని రంగరించి నుదుటికి రాసుకుంటే తలనొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. చర్మ వ్యాధుల నివారణకు ఈ మిశ్రమము వాడవచ్చును. చందనపు పొడిని నీటిలో చక్కెరతో పాటు కలిపి సేవిస్తే నొప్పి తో కూడకున్న అతి మూత్రవ్యాధి నుంచి ఉపశమనము పొందవచ్చును. చందనపు పొడిని కొత్తిమీర ఆకులతో కలిపి బాగా నూరి ఆముద్ద యొక్క సువాసనను ఆశ్వాదిస్తే తుమ్ములను తగ్గించ వచ్చును.


**తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు**

6వ అంతస్థు, TSGLI బిల్డింగ్, తిలక్ రోడ్, ఆబిడ్స్, హైదరాబాదు - 500 001.
ఫోన్ : +91 40 66364094, 24764096 website : www.tsmpb.in
E-mail : tsmapb@gmail.com


# శ్రీ గంధము సాగు వివరములు

## (సొంటాలమ్ ఆల్బమ్)



| | | |
|---|---|---|
| సాధారణ నామము | : | శ్రీ గంధము |
| శాస్త్రీయ నామము | : | సొంటాలమ్ ఆల్బమ్ |
| కుటుంబము | : | సొంటాలేసీ |
| ప్రాంతీయ నామము | : | చందనము |
| వాణిజ్యనామము | : | శ్రీ గంధము |
| ఉపయోగపడు భాగములు | : | |

**తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు**

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ

# శ్రీ గంధము

(సాంటాలమ్ ఆల్బమ్)

- **పరిచయము :** శ్రీ గంధము (చందనము) గా నామం కలిగిన ఈ మొక్క సాంటాలేసి కుటుంబానికి చెందినాది. శ్రీ గంధము మొక్క 4మీ. నుండి 9 మీ. ఎత్తు పెరుగే సతత హరిత వృక్షం. పండ్లు లోపల గట్టి విత్తనంతో , బయట పలుచని గుజ్జుతో ఉంటాయి. పండిన పండ్లు ఊదా రంగులో ఉంటాయి. లోపల ఒక గింజ ఉంటుంది.



**వ్యాప్తి :** భారత దేశంలోని శ్రీ గంధము మొక్క విస్తీర్ణంలో 90% విస్తీర్ణము (8300 కి.మీ.) కర్ణాటక, తమిళనాడు రాష్ట్రములలో విస్తరించి ఉంది. ఈ రాష్ట్రాలలో శ్రీ గంధము యొక్క సహజ పునరుత్పత్తి జరగుతుంది.

ఈ మొక్క తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, బీహర్, మరియు మణిపూర్ రాష్ట్రములలో కూడా దీనిని రైతులు పొలాలలో పెంచుతున్నారు.

- **నేలలు :** ఎర్రని ఇసుక నేలలలో ఈ చెట్లు బాగా పెరుగుతాయి. దీనికి తెమగల పొడి వాతావరణం కావాలి.

- **వాతవరణం :** చందనము మొక్క సగటున 600 మి.మీ. నుండి 1600 మి.మీ. వర్షపాతములో పెరుగుతుంది.

- **పంటకాలం :** కనీసము 15 నుండి 20 సంవత్సరములు

- **నర్సరీ :** ఇసుక, ఎర్రమట్టిలను 3:1 నిష్పత్తిలో సీడ్ బెడ్ తయారు చేసి, నిమాటిసైడ్ (ఏకలక్స్ లేదా తిమ్మెట్ 500 గ్రా. 10 మీ.X1మీ. బెడ్ కు) కలపాలి. పరిపక్వత చెందిన శ్రీ గంధము విత్తనములు సేకరించి, 10మీ.X1మీ. నారుమడికి 2.5 కిలోల విత్తనాన్ని సమానంగా పరచాలి, దాని పై ఎండుగడ్డిని పలచగా పరచాలి. మొలకలు కనిపించగానే గడ్డిని తొలగించాలి. విత్తనాలను 0.05% గిబ్బర్లిక్ ఆసిడ్ లో రాత్రి నానబెట్టినచో మొలకలు అధికముగా వచ్చును. శిలీంద్రాల వల్ల, నిమాటోడ్ వల్ల శ్రీ గంధమునకు తీవ్రమయిన తెగులు సోకుతుంది.

పాలిథీన్ సంచులను, 2:1:1 నిష్పత్తిలో ఇసుక, ఎర్రమట్టి, మాగిన ఎరువులను నింపాలి. నారు మొక్కలు 4 నుండి 6 ఆకుల దశకు చేరుకోగానే పాలిథీన్ సంచులలో నాటుకోవాలి. వెంటనే సంచులలో కంది విత్తనాలను వేయాలి. శ్రీ గంధము బాగా పెరగడానికి కంది మొక్క బాగా దోహదపడుతుంది. శ్రీ గంధము వేర్లుకు హాని కలుగకుండా నారు మొక్కలను జాగ్రత్తగా నారుమళ్ల నుండి తీయాలి. వేర్లను తడార నీయరాదు. మొక్కలు నాటిన తరువాత వారము రోజులునీడలో ఉంచాలి, రోజుకొక సారి నీరు పట్టాలి, కాని తేమ అధికంగా ఉండకుండ చూడాలి. కంది మొక్కలను ఎప్పటికప్పడు కత్తిరిస్తూ ఉండాలి, కంది మొక్కలు చందనము మొక్కల కంటే ఎక్కువ పెరిగిన చందనము మొక్కల పెరుగుదలకు హాని కలుగుతుంది.

నాట్లకు అవసరమయిన 30 సెం.మీ. ఎత్తుగల మొక్కలు 6-8 నెలల్లో తయారవుతాయి. వీటిని వచ్చే వర్షాకాలంలో పొలములో నాటుకోన వచ్చును.

- **ప్లాంటేషన్ :** భూమిని ఇరువైపులా లోతుగా దున్నాలి. 4మీ.X4మీ ఎడంలతో 45 సెం.మీX45 సెం.మీ.X45 సెం.మీ గుంతలు తవ్వాలి. గుంతలలో లిండేన్ పౌడరును చల్లవలెను. వర్మికంపోస్టు, వేప పిండి, పొడిమట్టిని కలిపి మిశ్రమంగా తయారు చేసి చెట్టునాటి గుంతను పూడ్చాలి.